ఎమ్మెల్యే గాంధీని కలిసిన శ్రీరామ్‌నగర్ ఏబ్లాక్‌వాసులు



ఎమ్మెల్యే గాంధీని కలిసిన శ్రీరామ్‌నగర్‌వాసులు

రాయదుర్గం: కొండాపూర్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ ఏబ్లాక్ వాసులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మంగళ వారం కలిశారు. కాలనీ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. కాలనీలో మంచినీటి సమస్య నెలకొందని, వేసవి దృష్ట్యా సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందించి మేనేజర్ సందీప్‌తో ఫోన్‌లో సమస్యను వివ రించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు బలరామ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్పలో కార్పొరేటర్ పర్యటన



రాజీవ్ గృహకల్పలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో కార్పొ రేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్పవాసులు కాలనీ మొత్తం సీసీ రోడ్లు వేయాలని కార్పొరేటర్‌ను కోరారు. నాగేందర్‌యాదవ్ మాట్లా డుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కారం, కొత్త రోడ్ల గురించి అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తానన్నారు. కార్యక్ర మంలో వార్డు మెంబర్ శ్రీకళ, స్థానిక నాయకులు చంద్రకళ, యోగి, మహేందర్, సుధాకర్, బసవయ్య, షఫీ, హరి, శ్రీను, సురేష్, సత్తార్, వెంకట్‌రెడ్డి, కుటుంబరావు, జమ్మయ్య తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



ఎల్లమ్మ తల్లి

రాయదుర్గం: గోపన్‌పల్లిలో వెలసిన ఎల్లమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికో త్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. అమ్మవారికి పూజలు, అర్చనలు, అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గచ్చిబౌలి కార్పొ రేటర్ గంగాధర్‌రెడ్డి పూజల్లో పాల్గొ న్నారు. కార్యక్రమంలో గోపన్‌పల్లివాసులు భక్తులు పాల్గొన్నారు.

మనూలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



మాట్లాడుతున్న వీసీ ప్రొ.ఐనుల్ హసన్

రాయదుర్గం: ప్రతి ఇజమ్ అనేది తాత్కాలికమే అని, వయస్సును బట్టి మార్పులు ఉంటాయని మనూ వీసీ సయ్యద్ ఐనుల్ హసన్ అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలో 'ఇస్లామిక్ స్టడీస్ ఇన్ ది మాడ్రన్ అండ్ పోస్ట్ మాడ్రన్ ఎరా– యాన్ అసెస్‌మెంట్ ఆఫ్ ఇండియన్ అండ్ ఇరానియన్ స్కాలర్స్' అనే అంశంపై ఇస్లామిక్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రెండురో జుల అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. కార్యక్ర మంలో ప్రొఫెసర్లు మహ్మద్ ఇషాక్, మహ్మద్,ఫరీదా సిద్ధిఖీ, మహ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం

పటాన్‌చెరు టౌన్: డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ బస్తి, జేపీ కాలనీలలో జీహెచ్‌ఎంసీ అధికారు లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటునకు ముదిరాజ్ బస్తీ, జేపీ కాల నీలో అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశామని ,త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా నందన్ రతన్‌ప్రైడ్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్ స్మశాన వాటికతో పాటు కొన్ని వీధులలో వీధి దీపాలు లేవని కార్పొరేటర్ దృష్టికి తేగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని మాదారం- కొడ కంచి గ్రామాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి మృతదే హాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమా చారం అందించడంతో బొల్లారం సీఐ నయీముద్దీన్, జిన్నారం ఎస్ఐ రాజారావులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వ్యక్తి ముఖంపై తీవ్ర గాయాలు ఉన్నాయి. ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. 50 ఏళ్ల ఉంటాయని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ నయీముద్దీన్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో లారీ డ్రైవర్ మృతి

జిన్నారం(పటాన్‌చెరు): విద్యుత్ షాక్‌తో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామంలో మంగళ వారం తెల్లవారు జామున జరిగింది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్‌లోని బీర్‌భమ్ జిల్లాలోని కాటగరియా గ్రామానికి చెందిన వసీం అక్రం(30) గండి మైసమ్మలో లారీ డ్రైవర్ పని చేస్తున్నాడు. అన్నారంలోని ఎన్‌బీకే ఇటుక బట్టీకి అవసరయ్యే బూడిదను వసీం అక్రం లారీలో తీసుకు వచ్చాడు. లారీలోని బూడిదను అన్‌లోడ్ చేసే క్రమంలో లారీపైకి ఎక్కిన వసీం పైన ఉన్న విద్యుత్ వైర్లను చూసుకోలేదు. దీంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బావ ముర్తుజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపు తున్నామని ఎస్ఐ వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆదాయం ఉన్నా అద్దె భవనంలోనే..



చందానగర్ హుడా కాలనీలో శిథిలావస్థకు చేరిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్



స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలు

- 100 కోట్ల రాబడి.. సొంత భవనానికి నోచని ఎక్సైజ్ స్టేషన్
- శిథిలావస్థకు చేరిన బిల్డింగ్‌లోనే విధులు

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి మండల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నుంచి సం వత్సరానికి సుమారు రూ.100 కోట్ల ఆదాయం వస్తుంది. కానీ ఈ స్టేషన్‌కు సొంత భవనం లేదు. చందానగర్ హుడా కాలనీలో చందాన గర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ కోసం అద్దె భవనం తీసుకున్నారు. లా అండ్ ఆర్డర్ పీఎస్‌కు సొంత భవనం నిర్మించుకున్న అనంతరం ఆ భవనంలోకి మండల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వచ్చింది. అప్పటి నుంచి ఆ ఇరుకు భవ నంలోనే పోలీస్ అధికారులు విధులు నిర్వహిస్తు న్నారు.కాగా ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. 2023 సంవత్స రంలో గోపన్‌పల్లి గ్రామంలో సర్వే నంబర్ 37లో 600 గజాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు రాష్ట్ర



అధికారుల వాహనాలకు స్థలం లేక స్టేషన్‌లోనే నిలిపిన దృశ్యం

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ భవన నిర్మాణానికి నిధుల కోసం ఉన్నతాధికారులకు విన్నవించామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

- శేరిలింగంపల్లి మండలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 39 వైన్స్‌లు, 102 బార్‌లు ఉన్నాయి.
- స్టేషన్‌లో ఒక ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఒక హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. 9 మంది కానిస్టేబుళ్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు ఉండడంతో ఇబ్బందులు పడు తున్నారు.
- స్టేషన్ భవనం ఇరుకుగా ఉండడం వలన సీజ్ చేసిన వాహనాలు ఉంచడానికి స్థలం లేదు.
- స్టేషన్‌లో స్థలం లేక వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు
- వర్షాకాలం గదులలోకి నీళ్ళు చేరి వస్తువులు, ఫైళ్ళు తడిసిపోతున్నాయి.

నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం



శేరిలింగంపల్లి మండలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు గోపన్‌పల్లిలో 600 గజాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కానీ భవన నిర్మాణానికి నిధులు కావాలి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం. నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

–లక్ష్మణ్‌గౌడ్, ఇన్‌స్పెక్టర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, శేరిలింగంపల్లి

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

రామచంద్రాపురం (పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన్ పరిధిలోని కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొ రేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఫెన్సింగ్ కాల నీ, బీడీఎల్, విద్యుత్ నగర్ కాలనీలలో జలమం డలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సం దర్భంగా ఫెన్సింగ్ ఏరియాలోని కాలనీవాసులు నీటి సమస్యను ఆమె దృష్టికి తీసుకురాగా పైపు లైన్లను తనిఖీ చేసి అవసరమైతే కొత్త పైప్ లైన్ వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ బిడీఎల్ కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్ మంజూరు అయిందని, అదేవి ధంగా విద్యుత్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 14 లో నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు స్థానికులు



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సింధు

ఫిర్యాదు చేశారని బోర్ వెల్‌కు మరమ్మతులు చేయించడంతోపాటు తాగునీటి వ్యవస్థను ఆధునీకరిస్తామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనే జర్ రాజశేఖర్, నాయకులు ఆదర్శరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం

రాయదుర్గం: విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖా ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం అన్నారు. గచ్చిబౌ లిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఎస్కీ స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్, రాష్ట్ర కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్, సాంకేతిక విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'అకడమిక్ లీడర్‌షిప్ ఎక్స్‌లెన్స్'అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యావిధానం–2020 ఫలితంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. 21వ శతాబ్దానికి అకడమిక్ లీడర్లుగా విద్యార్థు లను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఎస్కీ ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు మాట్లా డుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రేపటి పౌరులుగా ఎదిగే వారిని అందరూ ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకో వాలని సూచించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ కే వెంకటేశ్వర్‌రావు, విశ్రాంత ఐపీ ఎస్ అధికారి ఉమాపతి, ఎఫ్‌డీఎం హెడ్ సాయికి షోర్, పలువురు అధికారులు, ఉద్యోగులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంబాగ్ చెరువును కబ్జా చేస్తున్నారు



ఇరిగేషన్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్

మణికొండ: ఇబ్రహీంబాగ్ చెరువు చుట్టు పక్కల వెలుస్తున్న ఆక్రమణలను తొలగించటంతో పాటు చెరువులోని గుర్రపుడెక్కను తొలగించాలని మణి కొండ మున్సిపాలిటీ, 7వ వార్డు కౌన్సిలర్ బి. పద్మారావు ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం వారికి వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ ఇరిగేషన్ శాఖ చెరువును కొంతమేర అభివృద్ధి చేసినా పూర్తి స్థాయిలో చేయలేకపోయా రన్నారు. దీంతో గుర్రపుడెక్క పెరిగి దోమల వ్యాప్తికి కారణమవుతుందన్నారు. చుట్టు పక్కల సర్వే నంబర్‌లు వేరేవి చూపుతూ చెరువుకు చెం దిన సర్వే నంబర్ 44లో నిర్మాణాలు చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎల్లమ్మ చెరువులో గుర్రపుడెక్క తొలగింపు

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీం తో ఆయన మంగళవారం జీహెచ్‌యంసీ ఎంట మాలజి సిబ్బంది చేత చెరువులోని గుర్రపుడె క్కను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతినగర్ పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగు నీరు ఎల్లమ్మ చెరువులో కలుస్తోందని దోమల బెడద, దుర్వాసన వెదజ ల్లుతోందని తెలిపారు. ఎమ్మెల్యే గాంధీ సహకా రంతో సుమారు రెండున్నర కోట్ల నిధులతో పైపు లైన్ నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. దీం తో చెరువులోకి మురుగునీరు రాకుండా మళ్లిస్తా మన్నారు. చెత్తను నాలాల్లో, చెరువుల్లో వేయొద్దని కోరారు. కార్యక్రమంలో యువనేత



చెరువులో గుర్రపుడెక్క, చెత్తను తొలగిస్తున్న ఎంటమాలజి సిబ్బంది

దొడ్ల రామకృష్ణగౌడ్, శివరాజ్ గౌడ్, రాజిరెడ్డి, పాండు, వాసుదేవరావు, ఎంటమాలజి సూపర్‌వై జర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రప్రదర్శన



మాదాపూర్: విద్యార్థులు వేసిన చిత్రాలు సంద ర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థులు వేసిన చిత్రాల ప్రదర్శనను మాదా పూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మంగళవారం ప్రారంభించారు 204 స్కూళ్ల విద్యార్థులు వేసిన 2వేల చిత్రాలు అం దుబాటులో ఉంచినట్టు నిర్వాహకులు తెలి పారు. ఈ ప్రదర్శన ఈనెల 29వ తేదీ వరకు కొనసాగనున్నట్టు తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్, టీఎమ్ఆ ర్ఈఐ సొసైటీ సెక్రటరీ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 20, పచ్చిమిర్చి 60, బెండ 60, కాకర 60, దొండ 60, దోస 30, ఆలు 25, చామ 60, కీర 30, బీర 60, వంకాయ 40, గోకర 60, బీన్స్ 50, బీట్‌రూట్ 40, క్యాప్సి కమ్ 60, క్యాబేజీ 30, క్యారెట్ 40, చిక్కుడు 60, ఉల్లి 25(కేజీ), ములక్కాయలు (3)20 , క్యాలీఫ్లవర్ (1) 40, సొరకాయ (కేజీ) 30, అల్లం 150, వెల్లుల్లి 300.

ఆలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో నూత నంగా నిర్మిస్తున్న శివాలయానికి మంగళ వారం బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి రూ.50వేలు విరాళం ఇచ్చారు. నిర్వాహ కులు అన్నివర్గాల ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. అలాగే పల్నాటి భాస్కర్, భాస్కర్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు సిమెంటును అందించేందుకు ముందుకు వచ్చారు.

కచ్చితమైన రోగ నిర్ధారణకు సాంకేతికత తోడ్పాటు

మాదాపూర్: చికిత్సకు సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన యంత్రపరికరాలు ఎంతో ఉప యోగపడతాయని మ్యాక్స్‌విజన్ ఐ హాస్పి టల్ గ్రూప్ సీఈఓ సుధీర్ అన్నారు. మాదా పూర్‌లోని మ్యాక్స్‌విజన్ ఐ హాస్పిటల్‌లో మంగళవారం జర్మన్ టెక్నాలజీ ష్విండ్ అమ రిస్– 500 యంత్రపరికరాన్ని ప్రారంభిం చారు. కచ్చితమైన రోగ నిర్ధారణ ,చికిత్సకు ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు.

14 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... ఆది, సోమవారాల్లో నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో 14 మందిని పట్టుకున్నట్టు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా, జడ్జి 14 మందికి ఒక్కొక్కరికీ రూ.వెయ్యి జరిమాన విధించి నట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

పింఛను మంజూరు పత్రాలు అందజేత



పింఛన్ పత్రాలు అందజేసిన కమిషనర్ విశాల్ అగర్వాల్

పటాన్‌చెరు టౌన్: పదవి విరమణ పొందిన నెల లోనే పింఛన్ పత్రాలు మంజూరు చేస్తున్నట్టు ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ విశాల్ అగ ర్వాల్ అన్నారు. మంగళవారం ప్రయాస పథకం లో భాగంగా పటాన్‌చెరు మండలం రుద్రారం గీతం యూనివర్సిటీ నిర్వహించిన నిధి ఆప్ కే నిఖత్ 2.0 కార్యక్రమంలో ఫిబ్రవరి నెలలో 14 మందికి పింఛన్ మంజూరు చేయగా అందులో ఆరుగురికి పింఛన్ మంజూరు పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా కమిషనర్ విశాల్ అగ్ర వాల్ మాట్లాడుతూ...యాజమాన్యాలు , చందా దారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్‌తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన వారికి రిటైర్ అయిన నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అందజే యడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి మనోజ్ కుమార్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి పెద్దిరాజు, గీతం యూనివ ర్సిటీ డైరెక్టర్ డి.వి.వి.ఎస్.ఆర్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసిన ప్రొఫెసర్ దిబాకర్‌దాస్

మియాపూర్ : మియాపూర్ మదీనాగూడలోని శ్రీనిధి స్కూల్‌లో మంగళవారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీ ప్రొఫెసర్ దిబాకర్ దాస్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమం లో శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ నల్ల పాటి రాజేశ్వరి, స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటే శ్వర్, డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ ,ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెరువులను కాపాడాలి



తహసీల్దార్ వెంకారెడ్డిని కలిసిన భాస్కర్‌రెడ్డి

శేరిలింగంపల్లి: చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకా రెడ్డిని మంగళవారం కోరారు. అభివృద్ధి పేరుతో లేక్ బ్రీజ్, లేక్ వ్యూల పేరు మీద కార్పొరేట్ సం స్థల కుట్రలకు చెరువులు మాయం అవుతు న్నాయని తహసీల్దార్‌కు వివరించారు. అభివృద్ధి పేరుతో చెరువుల్లో నీరు లేకుండా చేయడం వలన పరిసర ప్రాంతాల్లోని బోర్లలో నీరు అడుగంటి పోతోందన్నారు. జీహెచ్‌ఎంసీ గుడ్డిగా అను మతులు ఇవ్వడాన్ని నిరోధించాలని కోరారు. నల్లగండ్ల పెద్ద చెరువులో కబ్జాలపై చర్యలు తీసు కోవాలని కోరగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని భాస్కర్ రెడ్డి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం



హఫీజ్‌పేట్ : చందానగర్‌లోని లైట్ హౌజ్ కమ్యూనిటీస్ ఫౌండేషన్‌లో మంగళవారం వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కాలనీ వాసులు కంటి, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేయించు కున్నారు. శిబిరంలో క్లోవ్ డెంటల్ క్లినిక్, మెడికవర్, అపోలో ఫార్మసీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య రంగంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు

మాదాపూర్: వైద్య ఆవిష్కరణలను అభివృద్ధి చేయ డం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి మార్పిడిని ప్రోత్స హించడంలో ముందుంటామని పశ్చిమ ఆస్ట్రేలియా ఆరోగ్యశాఖ మంత్రి అంబర్ జడే శాండర్సన్ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో మంగళవారం ఆరోగ్యం, వైద్యం, లైఫ్ సైన్సెస్‌పై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ దేశంలో వైద్య రంగంలో పెట్టుబడుదారులకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వెస్ట్రన్ ఆస్ట్రేలియా బయో ఆసియాతో గ్లోబల్ పార్ట్‌నర్‌గా భాగస్వామ్యం చేసుకున్నట్టు చెప్పారు. హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్ రంగాలలో తెలంగాణ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

భారత్ అభివృద్ధి దిశగా పయనిస్తోంది



విశ్వేశ్వర్‌రెడ్డిని సత్కరిస్తున్న పండితులు

హఫీజ్‌పేట్ : భారతదేశం అభివృద్ధి దిశగా పయని స్తుందని చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మియాపూర్‌లోని సితార గ్రాండ్ హోటల్‌లో జరిగిన బ్రాహ్మణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు అందరికి అందితే పేదరికానికి ఆస్కారం ఉండదన్నారు. పేదరిక నిర్మూలనకు బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. అనంతరం శంకర్ శర్మ, రాజేశ్వర్ శర్మలు మాట్లాడుతూ ధర్మ సంరక్షణ చేయా లన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు.

3.84 కిలోల గంజాయి సీజ్

- ఒకరి అరెస్ట్, ద్విచక్ర వాహనం స్వాధీనం

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 3.84 కిలోల గంజాయిని సీజ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద సోమవారం రాత్రి గంజాయి తరలిస్తు న్నారనే విశ్వసనీయ సమాచారంతో బహదూర్‌పు రాకు చెందిన అభినాష్ దత్తను రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకు న్నారు. ఈ మేరకు గంజాయిని సీజ్ చేసి శేరిలిం గంపల్లి మండల ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు నింది తుడిని రిమాండ్‌కు తరలించారు.



గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు